https://vijayamdaily.com

# విజయం


పేజీలు : 7

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం | భద్రాద్రి | కొత్తగూడెం

శనివారం / డిసెంబర్ 03 / 2022

https://vijayamdaily.com




సర్పంచ్‌ల నిరసన సెగ సర్కారుకు తాకే పరిస్థితి కనిపిస్తోంది. అభివృద్ధి పనులకు అప్పులు చేసి పెట్టుబడి పెట్టిన సర్పంచ్‌లు.. బిల్లులు సకాలంలో రాక..అవస్థలు పడుతున్నారు. వడ్డీలు చెల్లించలేక లబోదిబో మంటున్నారు. ప్రభుత్వం తీరుపై ఆగ్రహం వ్యక్తమవుతోంది.

## సర్కారుకు సర్పంచుల

# నిరసన సెగ..?





- అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు....
- బిల్లుల చెల్లింపుల్లో తీవ్ర జాప్యం....
- వడ్డీలు చెల్లించలేక సర్పంచ్‌ల అవస్థలు...
- త్వరలో ముగియనున్న పదవీ కాలపరిమితి...
- బిల్లులు రాకపోతే ఆత్మహత్యలే శరణ్యమంటున్న వైనం....

(భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో)

(చామంచుల కృష్ణార్జునరావు)

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు నిలిచిపోయి, అప్పు చేసి చేపట్టిన అభివృద్ధి పనులకు సకాలంలో బిల్లులు రాక అప్పుల భారంతో ఇబ్బంది పడుతున్నామని మండలంలోని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మణుగూరు మండలంలో 14 గ్రామపంచాయతీలు ఉన్నాయి. అన్ని గ్రామపంచాయతీల పరిధిలో రైతు వేదికలు, వైకుంఠ ధామాలు, క్రీడా ప్రాంగణాలు, పల్లె ప్రకృతి వనాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గ్రామాల్లో అంతర్గత రహదారులు, డ్రైనేజీలు మొదలగు అభివృద్ధి పనులను సర్పంచులు చేపట్టారు. ఎన్ఆర్జీఎస్ పథకం కింద శ్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలకు సర్పంచులు లక్షల రూపాయల్లో అప్పులు తెచ్చి పనులు పూర్తిచేసి, బిల్లుల కోసం సంవత్సరం నుంచి ఎదురుచూస్తున్నారు. సర్పంచ్ గా ఎన్నికైనప్పటి నుంచి ఇప్పటికే గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు చేసినా, ఏ పనికి ఇంతవరకు పూర్తి స్థాయిలో బిల్లులు రాలేదని వారు వాపోతున్నారు. నెల నెలా రావాల్సిన కేంద్ర, రాష్ట్రప్రభుత్వ నిధులు సైతం నిలిచిపోయాయని, గ్రామపంచాయతీల నిర్వహణ, మల్టీపర్పస్ సిబ్బందికి సైతం వేతనాలు చెల్లించలేని దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- మిగతా 2లో



## ఖమ్మం ఫారెస్ట్‌లో

# మరో సంఘటన

- ఓఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మోటర్ సైకిల్ దగ్ధం
- అటవీ సమీపంలో వరిపొలంలో ద్విచక్రవాహనం పార్క్ చేయగా నిప్పంటించిన దుండుగులు
- ఫారెస్ట్ శాఖలో భయం..భయం



(ఖమ్మం,పెనుబల్లి-విజయంన్యూస్): ఒక పక్క ఫారెస్ట్ అధికారులపై దాడులు.. మరో పక్క ఫారెస్ట్ అధికారిని హత్య చేయడంతో ఫారెస్ట్ శాఖలోనే భయాందోళన నెలకొనగా, ఆ సంఘటనలు మర్చిపోకమునుపే మరో సంఘటన చోటు చేసుకుంది. ఖమ్మం జిల్లాలోని పెనుబల్లి మండలంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మోటర్ సైకిల్ కు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పటించి పరారైయ్యారు. దీంతో ఫారెస్ట్ శాఖలో మరోసారి టెన్షన్ వాతావరణం నెలకొంది. ఇప్పటికే ఎఫ్ ఆర్వో హత్య అనంతరం మాకు రక్షణ కల్పించాలని, మాకు ఆయుదాలు ఇవ్వాలని ఫారెస్ట్ అధికారులు ఆందోళన చేస్తుండగానే మరోక సంఘటన జరగడంతో వాళ్లు ప్రభుత్వంపై మరింత డిమాండ్ పెంచే అవకాశం కనిపిస్తోంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం బ్రహ్మళకుంట శివారులో అడవిలో వేటగాళ్లు జంతువుల కోసం కరెంటు వైర్లు బిగిస్తున్నారనే సమాచారం ఫారెస్ట్ అధికారులకు తెలిసింది. దీంతో సమాచారం

- మిగతా 2లో

## మారని కొందరి

# తహాసీల్దార్ల తీరు

- శాఖ నిర్వీర్యం అవుతున్నవెనక్కితగ్గని కొందరి పనితీరు
- ధరణిని పావుగా చేసుకుని అక్రమాలు
- ధరణి లక్ష్యాన్ని నిరుగారుస్తు అక్రమ రిజిస్ట్రేషన్లు
- ఎక్కడ ఉద్యోగం చేసిన 'క్రిష్ణ'డి లీలలే
- రవింద్రుడి మాయ చెప్పనక్కర్లేదు..?
- కొందరి వల్ల అందరికి చెడ్డపేరేనా..?



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్): రెవెన్యూశాఖ అక్రమాలకు నిలయంగా మారిందని స్వయంగా సీఎం కేసీఆర్ ప్రకటించారు.. ఆ శాఖలో మార్పులు చేర్పులు తప్పవని అన్నారు.. ఇప్పటికే వీఆర్వో వ్యవస్థను పూర్తి స్థాయిలో తొలగించారు.. వీఆర్ఏ వ్యవస్థపై నీలినిడలు కమ్ముకున్నాయి.. ఏ సమయంలో ఏ ప్రకటన వస్తుందో..? అర్థంకానీ పరిస్థితి.. ఇప్పటికే అనేక మంది తహాసీల్దార్లు, డిప్యూటీ తహాసీల్దార్లు ఏసీబీలకు పట్టుబడి కోట్ల

- మిగతా 2లో

# ఖమ్మం ఫారెస్ట్‌లో మరో సంఘటన

(మొదటి పేజీ తరువాయి)

తెలుసుకున్న ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కాళీ ద్విచక్ర వాహనంపై సంఘటనకు వెళ్లేందుకు ప్రయత్నం చేశారు. కాగా వరిపోలాలు అడ్డు రావడంతో ఆయన పోలం పక్కనే మోటర్ సైకిల్ ను అక్కడ పెట్టి లోపలికి వెళ్లి వచ్చి తిరిగి చూసే సరికి గుర్తు తెలియని వ్యక్తులు మోటర్ సైకిల్ కు నిప్పు పెట్టి తగులబెట్టారు. సమీప రైతులు, ఫారెస్ట్ అధికారి ఫోన్ చేసి తెలియజేయటంతో సంఘటనా స్థలానికి పరుగెత్తుకుంటూ వచ్చారు. ఈ లోపే వాహనం పూర్తిగా దగ్ధం అయ్యింది. దీంతో ఆ ఫారెస్ట్ అధికారి ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. ఇంతలో మీడియాలో రావడంతో ఫారెస్ట్ అధికారులు, ఉద్యోగులు భయాందోళన చెందుతున్నారు. అయితే చంద్రుగొండ మండలం బెండాలపాడు ఘటన మరవక ముందే మరో ఘటన జరగటంతో అటవీ శాఖ అధికారులు ఉలిక్కిపడ్డారు. దీంతో ఫారెస్ట్ అధికారులు విధులను బహిష్కరించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోండి

### బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత

**బూర్గంపహాడ్, డిసెంబర్ 02(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలోని వివిధ పోలింగ్ బూత్ లలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందాలని డిసెంబర్ 3,4, తేదీలలో నమోదు కార్యక్రమం ఉంటుందని బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ నమోదు నిర్వహించే తేదీలలో బూత్ లేవల్ అధికారులు పోలింగ్ తేదీలలో అందుబాటులో ఉంటారని 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



# సర్కారుకు సర్పంచ్‌ల నిరసన సెగ..?

(మొదటి పేజీ తరువాయి)

నెల నెల వచ్చే నిధులతోనే విద్యుత్ బిల్లులు, జీపీ ట్రాక్టర్ కి డీజిల్ , కిస్తీలు, మల్టీపర్పస్ సిబ్బంది వేతనాలు చెల్లించాల్సి ఉంది. కొన్ని నెలలుగా ఇటు రాష్ట్ర, అటు కేంద్రప్రభుత్వం నుంచి వచ్చే నిధులు సైతం రాక వేతనాలు చెల్లించలేక పోతున్నారు.



**తెచ్చిన అప్పులు తీరేనా..?**

లక్షల రూపాయలు అప్పు తెచ్చి గ్రామాల అభివృద్ధి పనులు చేపట్టామని సర్పంచ్ లు చెబుతున్నారు. పనులు పూర్తై ఏళ్లు గడుస్తున్నా ఇంతవరకు బిల్లులు తీసుకోలేదని, పదవీకాలం మరి కొద్ది నెలల్లో ముగియనుండడం, ఆరు నెలల ముందే సర్పంచ్ ల చెక్కు పవర్ రద్దు కానుండడంతో చేసిన అప్పులైన తీరుతాయో లేదోనని సర్పంచ్ లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పూర్తి చేసిన పనుల బిల్లులను వెంటనే విడుదల చేసి అప్పుల భారంతో మగ్గుతున్న సర్పంచులను ఆదుకోవాలని ప్రభుత్వాలను కోరుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్ లు ప్రభుత్వంపై తిరగబడుతున్నారు. పెండింగ్ బిల్లులు చెల్లిస్తేనే గ్రామాల్లో ప్రల్లెప్రగతి కొనసాగుతుందని తేల్చి చెప్పారు. ఇటు అధికార పార్టీ సర్పంచ్ లు కూడా నిరసనల్లో పాల్గొంటున్నారు. లక్షలకు లక్షలు అప్పులు చేసి.. గత పల్లెప్రగతిలో పనులు చేయిస్తే.. ప్రభుత్వం నిధులు విడుదల చేయకుండా తమను వేధిస్తోందని సర్పంచ్ లు వాపోయారు. మిత్తీలు పెరిగిపోయి కొంత మంది సర్పంచ్ లు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని ఆరోపిస్తున్నారు. పెండింగ్ డబ్బులను చెల్లించనిది ఐదో విడత పల్లెప్రగతి పనులు ఎలా చేయిస్తామని నిలదీస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పల్లెప్రగతి కార్యక్రమంపై సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్న అధికారులకు సర్పంచ్ ల నిరసన సెగ తగులుతోంది. సమావేశంలోనే %వీూణూ%లను గట్టిగా నిలదీస్తున్నారు. రాజీనామాలైనా చేస్తాం.. మాకీ పదవులు వద్దూ అంటూ సర్పంచ్ లు తేల్చి చెప్తున్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, పచ్చదనాన్ని పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం 2019 సెప్టెంబర్ 6 నుంచి అక్టోబర్ 5 వరకు 30 రోజులు పల్లెప్రగతి నిర్వహించింది. రెండో విడత 2020 జనవరి 2 నుంచి 10 రోజుల పాటు కొనసాగింది. మూడో విడత 2020 జూన్ 1 నుంచి ఎనిమిదిరోజులు కొనసాగింది. నాలుగో విడత 2021 జులై 1 నుంచి 10 రోజులు కొనసాగింది. అయితే పల్లెప్రగతి ఉన్న ప్రతీ సారి సర్పంచ్ లు బయట అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. పనులు జరిగిన తర్వాతే ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తోంది. దీంతో సర్పంచ్ లు మిత్తీలకు అప్పు తెచ్చి పనులు చేయించారు. ఇప్పటి వరకు ఆ పెండింగ్ బిల్లులను ప్రభుత్వం విడుదల చేయలేదు. దీంతో సర్పంచ్ లపై భారం పడింది. చేసిన పనులకు రావాల్సిన డబ్బుల కోసం కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. అనేక సార్లు అధికారులు, ఎమ్మెల్యేలకు మొరపెట్టుకున్నారు అయినా ఫలితం రాలేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే 15 వ కమిషన్ నిధులను కూడా గ్రామ పంచాయతీలు వాడుకోకుండా ఫ్రీజింగ్ చేసింది. తమ సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా పల్లెప్రగతిని బైకాట్ చేస్తామని సర్పంచ్ లు హెచ్చరించారు.

రాష్ట్రవ్యాప్తంగా 12 వేల 769 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. దాదాపు అన్ని గ్రామాల్లో సర్పంచ్ లు ప్రభుత్వంపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు, శ్మశానవాటికలు, రైతువేదికలు తదితర అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు దాదాపు సంవత్సరం నుంచి పెండింగ్ లో ఉన్నాయి. పంచాయతీ అకౌంట్లలో పైసలు ఉన్నప్పటికీ వాటిని ప్రభుత్వం ఫ్రీజింగ్ చేసింది. దీంతో సర్పంచ్ లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని చోట్ల ఆస్తులు తాకట్టు పెట్టి సర్పంచ్ లు పనులు చేయించారు. ప్రభుత్వం నుంచి పెండింగ్ బిల్లులు రిలీజ్ కాకపోవడంతో పుస్తెల తాడు అమ్మి.. తెచ్చిన అప్పుకు వడ్డీ కట్టామని సర్పంచ్ లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఈ ఇష్యూ పొలిటికల్ టర్న్ తీసుకుంది. సర్పంచ్ ల న్యాయబద్ధమైన డిమాండ్లకు సంపూర్ణ మద్దతు ఇస్తామని బండి సంజయ్ బహిరంగ లేఖ విడుదల చేశారు. టీఆర్ఎస్ పాలనలో పల్లెల్లో సమస్యలు పెరిగాయని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. పుస్తెలు అమ్మి వడ్డీ కట్టాల్సిన పరిస్థితి తెచ్చారని ఫైర్ అయ్యారు.

# మారని కొందరి తహసీల్దార్ల తీరు

(మొదటి పేజీ తరువాయి)

రూపాయల అక్రమ అస్తులు ఉన్నట్లుగా గుర్తించి ఆ శాఖకే మచ్చతెచ్చిన పరిస్థితి.. దీంతో రెవెన్యూ శాఖకే నిర్వీర్యం అవుతున్నట్లుగా కనిపిస్తోంది.. ప్రజలకు రెవెన్యూశాఖ పై నమ్మకం పోయింది.. ధరణి పోర్టల్ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.. ఇంతటి ఇబ్బందికర పరిస్థితులున్న రెవెన్యూశాఖలో కొంత మంది తహసీల్దార్లలో మార్పులు రావడం లేదు.. ధరణిని అసరగా చేసుకున్న కొందరు తహసీల్దార్లు అడ్డదారుల్లో సంపాధన కోసం అక్రమాలకు పాల్పడుతున్నారు.. ఖమ్మంజిల్లాలోని కొన్ని మండలాల్లో ఈ పరిస్థితి నేలకొంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే రైతులకు మేలు చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ధరణి పోర్టల్ ను ఏర్పాటు చేసింది. ప్రతి ఒక్కఅర్హుడికి భూ హక్కులు కల్పించాలనే ఆలోచనతో తెలంగాణ ప్రభుత్వం ధరణి పోర్టల్ ను ప్రవేశపెట్టింది. అయితే ఇదే అసరగా చేసుకున్న రెవెన్యూశాఖాధికారులు, వీఆర్వోలు అందినకాడిక దండుకున్నారు. కొందరు వీఆర్వోలు, వీఆర్ఏలో లక్షల్లో సంపాధించుకుంటే,కొందరు తహసీల్దార్లు మాత్రం కోట్లకు పడగేత్తిన పరిస్థితి ఉంది. ఇందులో ఖమ్మం జిల్లాలో ఐదు నియోజకవర్గాలు, 21 మండలాలు ఉన్నాయి. అన్ని మండలాలకు తహసీల్దార్లు పనిచేస్తున్నారు. అయితే కొన్ని మండలాల్లో తహసీల్దార్లు అక్రమాలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా గతంలో కూసుమంచి, తిరుమలాయపాలెం, కొణిజర్ల, కారేపల్లి, కామేపల్లి తదితర మండలాల్లో అక్రమాలు జరిగినట్లుగా అధికారులు స్పష్టం చేసిన పరిస్థితి ఉంది. ధరణి వచ్చిన కొత్తలో భారీగా అక్రమాలు చేసినట్లుగా తెలుస్తోంది.. దీంతో కొంత మంది తహసీల్దార్లపై కూడా వేటుపడింది.. కొంత మంది డిప్యూటీ తహసీల్దార్లు, ఆర్ఐలు ఏసీబీకి చిక్కారు. గతంలో అక్రమాలు, అవినీతి ఉన్నప్పటికి ధరణి పోర్టల్ వచ్చిన తరువాత, పాత పాస్ పుస్తకాలను రద్దు చేసిన తరువాత రెవెన్యూశాఖ అవినీతి శాఖగా మారింది.. అందినకాడికల్ల దండుకున్నారు. రైతుల అమాయకత్వాన్ని అసరగా చేసుకుని లక్షల్లో దండుకున్న పరిస్థితి చూశాం. ఈ సందర్భంలో పాలేరు, మధిర, ఇల్లందు, సత్తుపల్లి నియోజకవర్గాల్లోని ఆయా మండలాల రెవెన్యూ కార్యాలయాల ఎదుట బాధిత రైతులు ధర్నాలు చేశారు. దీంతో రెవెన్యూ శాఖపై ప్రజలకున్న నమ్మకం పోయిందనే చెప్పాలి. స్వయంగా సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా రెవెన్యూశాఖలో అవినీతి పెరిగింది.. అందినకాడికి దండుకుంటున్నారు, అందుకే పోర్టల్ మార్చేస్తున్నానని ధరణి పెడుతున్నానని స్వయంగా ప్రకటించారు. అంతే కాకుండా రెవెన్యూ వ్యవస్థలో చాలా మార్పులు తీసుకరావాల్సిన అవసరం ఎంతైన ఉందని చెప్పారు. అంతలోనే వీఆర్వోలను రద్దు చేశారు. వారంత నెలల తరబడి డ్యూటీ చేయకుండానే వేతనాలు తీసుకున్నారు. రాష్ట్ర చరిత్రలో నెలల తరబడి విధులకు హాజరు కాకుండా జీతం తీసుకున్న ఉద్యోగస్తులుగా వీఆర్వోలు రికార్డు సష్టించారు. అయితే ఆ శాఖను సీఎం కేసీఆర్ పూర్తిగా రద్దు చేసి, వారందర్ని వివిధ శాఖలలో సర్దుబాటు చేశారు. ఇక వీఆర్ఏల పరిస్థితి అంతంమాత్రమే అయ్యింది.. వాళ్ళ విధులు కూడా ఊడిపోతే ముక్కులాంటిదే అయ్యినట్లు కనిపిస్తోంది. ఎప్పుడు ఏం జరుగుతుందో..? అర్థంకానీ ప్రశ్నార్థకం అయ్యింది. ఇక తహసీల్దార్లకు రిజిస్ట్రేషన్ల బాధ్యతలు పెంచారు. పని కల్పించారు. దీంతో కొంత అవినీతి తగ్గిందనే చెప్పాలి. కానీ కొందరు తహసీల్దార్లు మాత్రం వారి చేతిలో పని అన్నట్లుగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.

**ఎన్ని సార్లు సస్పెండ్ చేస్తారు..?**

రెవెన్యూశాఖకే మచ్చ తీసుకొచ్చిన కొంతమంది తహసీల్దార్లు పదేపదే అక్రమాలు చేస్తున్న, అవినీతికి పాల్పడుతూ సంచలనంగా మారారు. ఏ మండలం పోయిన మారూటే వేరు..? మేమంతే..? మమ్మల్ని ఎవరేం చేయలేరు అన్నట్లుగా వారు వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోంది. ఓ తహసీల్దార్ కూసుమంచిలో విఫరీతమైన అక్రమాలు చేసి, అవినీతికి పాల్పడి, ఇష్టానుసారంగా డబ్బు దండుకుని చివరికి సస్పెండ్ అయ్యే పరిస్థితికి వచ్చాడు. బాధిత రైతులు రెవెన్యూ కార్యాలయం ఎదుటనే పురుగులు మందు తాగే ప్రయత్నం చేశారు. టెంట్లేసుకుని ధర్నా చేశారు. పాస్ పుస్తకాలను విసిరేశారు. జిల్లా ఉన్నతాధికారులకు విచారణలో తప్పులు చేసినట్లు తేలి సస్పెండ్ చేశారు. అనంతరం ఇతర మండలానికి వెళ్లిన నా రూటే సపరేట్ అన్నట్లుగా మళ్లీ అదే అక్రమం, అదే అవినీతి.. అక్కడ ధర్నాలు, గొడవలు.. ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయగా విచారణ చేపట్టిన అధికారులకు షాకింగ్ నిజాలు తెలిసి జిల్లా కలెక్టర్ కు నివేదిక ఇవ్వగా, ఆ తహసీల్దార్ ను మరోసారి సస్పెండ్ చేశారు. తిరిగి మళ్లి పోస్టింగ్ ఇచ్చినప్పటికి ఆ మండలంలో కూడా అదే పని. సవ్యంగా సాగుతున్న ధరణి పోర్టల్ రిజిస్ట్రేషన్ ప్రక్రీయను పక్కదోవ పట్టించి అక్రమాలకు పాల్పడుతున్నారంటే వారు ఏవిధంగా అవినీతి సొమ్మును బోజనంలా తినాలని భావిస్తున్నారంట అర్థం చేసుకోవాలి. అలా అవినీతికి పాల్పడుతున్నారని ఉన్నతాధికారులు తెలుసుకుని విచారణ చేయగా, మళ్లీ అదే తీరు. దీంతో ఆ తహసీల్దార్ ను మరోసారి సస్పెండ్ చేశారు. ఇలా రెండు, మూడు సార్లు తప్పులు చేస్తూ దొరికిపోయినప్పటికి సస్పెండ్ చేస్తున్నారు. మూడు నెలల్లో పోస్టింగ్ లు ఇస్తున్నారు. తిరిగి ఆ తహసీల్దార్ షరామామూలే అన్నట్లుగా జరిగిపోతుంది.

**బదిలీ చేసి చేతులు దులుపుకున్న అధికారులు..?**

కారేపల్లి తహసీల్దార్ అక్రమాలు చేస్తున్నారని, దొంగ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేస్తున్నారని పలువురు గ్రామస్థులు, అధికారులు ఆరోపిస్తున్నారు. ధరణి పేరుతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆ తహసీల్దార్ పై పూర్తి స్థాయిలో ఆరోపణలు వచ్చాయి. సంబంధిత అధికారులకు పలువురు రైతులు ఆరోపణలు చేయగా, విచారణ చేపట్టిన అధికారులు తప్పుడు పనులు జరుగుతున్నట్లే తెలుసుకున్నారు. సమయం కోసం చూశారు.

పక్క మండలానికే బదిలీ చేశారు. అసలే ఇప్పటికే ఆ మండలానికి సంబంధించిన తహసీల్దార్ అక్రమాలతో సస్పెండ్ చేయగా, తిరిగి ఆస్థలానికి అవినీతి, అక్రమాలు చేస్తున్నాడే ఆరోపణలు ఉన్న ఆ మండలానికి తిరిగి పంపించారు. అవినీతిమయం చేస్తున్న ఓ తహసీల్దార్ ను బదిలీ చేసి చేతులు దులుపుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది. తద్వారా ప్రజలు మరింత నమ్మకం, విశ్వాసం కోల్పోయే పరిస్థితి ఉంది. అందుకే అక్రమాలకు పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

జిల్లా స్టాఫర్లు.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను
వేగవంతమైన మీడియా ..నిజాయితీ కలిగిన మీడియా కావాలని జనం కోరుకుంటున్నారు. అలాంటి ఆలోచనతోనే జనం కోసం.. నిజం కోసం.. ప్రతి వార్త ప్రజల కోసం అనే ట్యాగ్‌లైన్‌తో జనం ముందుకు వచ్చిన మా విజయం తెలుగు టీవి , య్యూట్యూబ్ చానల్ ను ప్రారంభించిన అతి కొద్దిరోజుల్లోనే అత్యతిధిక ప్రజాదరణ పొందింది. అలాంటి దమ్మున మీడియాలో పనిచేసేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్రాల నుంచి జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను. ఎటువంటి టార్గెట్‌లు లేవు
ఆసక్తి కలిగిన వారు మీ రిజమ్‌ను hanumananjaiah@gmail.com పంపించగలరు.
VijayamTV
విజయం టీవి తెలుగు న్యూస్ చానల్





ఏమి చేతుర లింగా..? ఏమి చేతు..? అనుకున్నది ఒక్కటాయే..అయ్యిందేమో మరోక్కటాయే..? పార్టీ మారితేనేమో..మంచి గిఫ్ట్ ఇచ్చిండాయే..? అగ్గువకే వచ్చిందని సంబురం పడినాయే..? అంతలోనే ఏమైందో..? తెలియదు కానీ.. అధికారులు దాడులాయే..? ఇంకేముంది.. పాయే..? అంతా అయిపాయే..? ఇది ఓ సినికవి రాసిన కవిత్వమే అయినా..? అక్షరాల సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు తగిలినట్లే కనిపిస్తుంది.. పార్టీ మారినందుకు ప్రేమతో సీఎం కేసీఆర్ ఇచ్చిన గిఫ్ట్‌ను ఎన్ఎస్పీ అధికారులు ఎగరేసుకపోయేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నారు.. ముఖ్యమంత్రి ప్రేమతో అగ్గువ ధరకే అప్పనంగా ఇచ్చిందని తెలిసినప్పటికి అధికారులు అంతబలవంతంగా నోటీసులు ఇచ్చుడేంటో..? ఎవలికి బోద పడటం లేదంటున్నారు రాజకీయ విశ్లేషకులు.. వారికే అంతుచిక్కని ప్రశ్నగా మారింది..? అగ్గువకే ఇచ్చినట్లు పత్రం కూడా సర్కార్ ఇచ్చింది.. జీవో విడుదల చేసింది.. అయినప్పటికి ఎందుకు నోటీసులిచ్చిందో..? ఎవలికి బుర్రకెక్కడం లేదంటా..? అయితే మస్తు కుట్ర దాగున్నదని, తెర వెనక ఉన్నదేవరు..? నడిపించేనాథుడేవ్వరూ..? మాకుతెలుసున్నట్లుగా సండ్ర వర్గీయులు అనుమానాలను వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది..ప్రదాత,విదాతలే ఇదంతా చేయిస్తున్నారా..? అన్నట్లుగా సండ్ర వర్గీయులు అనుమానిస్తున్నారు.. సర్కార్ అగ్గువ ధరకు జీవో తో సహా మార్చేసి ప్రకటించిన భూమిని ఎన్ఎస్ పీ అధికారులు నోటీసులేందుకు ఇచ్చింద్రో మరికొంత విశ్లేషణగా చూడాల్సిందే..?

# ఎమ్మెల్యే సండ్రకు ఎదురుదెబ్బ

- సీఎం ప్రేమతో ఇచ్చిన స్థలం పాయే
- పార్టీ మారినందుకు గిఫ్ట్ ఇచ్చిన సీఎం కేసీఆర్
- మూడేళ్లలో నోటిసులీచ్చిన ఎన్ఎస్పీ అధికారులు
- ఖాళీ చేయించేందుకు విశ్వప్రయత్నాలు
- మండిపడుతున్న ఎమ్మెల్యే..?



**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్):** సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు ఎదురుదెబ్బ తగలింది.. పార్టీ మారడంతోనే మొదటి గిఫ్ట్ గా ఆయన నివాసం ఉంటున్న ఎన్ఎస్పీ క్యాంఫ్ కార్యాలయంలోని ఎమ్మెల్యే క్వార్టర్స్ ఇంటిని సీఎం కేసీఆర్ చాలా అంటే చాలా తక్కువ ధరకు సండ్రకు రాసిచ్చేశారు. అంతేకాకుండా జీవో విడుదల చేశారు. రిజిస్ట్రేషన్ కూడా చేయాలని చూశారు..? అయ్యిందో..?కాలేదో..? తెలియదు కానీ.. సీఎం కేసీఆర్ మొదటిగా ఇచ్చిన అపూర్వ గిఫ్ట్ ఇది. ఏం జరిగిందో ఏమో కానీ ఎన్ఎస్పీ అధికారులు సండ్ర వెంకటవీరయ్యకు షాక్ నిచ్చారు. క్వార్టర్స్ ను ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చినట్లు తెలుస్తోంది.. దీంతో ఎమ్మెల్యేకు చిర్రెత్తింది.. నాలుగు సార్లు గెలిచిన ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు నోటీసులు ఇవ్వడంతో సండ్ర వెంకటవీరయ్య తన ప్రస్తుత రాజకీయ గురువైన సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ కు చెప్పినట్లు తెలుస్తోంది.. అయినప్పటికి ఫలితం లేదంటా..? ఎన్ఎస్పీ అధికారులు నోటీసులు ఇవ్వడం, ఖాళీ చేయాలని ఒత్తిడి చేయడం, చేసేది లేక ఖాళీ చేయాల్సిన అవస్యకత ఏర్పడిందని తెలుస్తోంది.

## ఆభూమి ఎలా వచ్చిందంటే..?

సండ్ర వెంకటవీరయ్య పాలేరు నియోజకవర్గం నుంచి 1994లో సీపీఎం పార్టీ అభ్యర్థిగా విజయం సాధించారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో సండ్ర ఓడిపోగా, ఆ తరువాత ఆనాటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాయంలో టీడీపీ పార్టీలో చేరి 1999లో పాలేరు నుంచి పోటీ చేసి ఓటమి చెందారు.అయితే అప్పటికే ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎన్ఎస్పీ క్వార్టర్స్ లో సీ/2 క్వార్టర్స్ ను కేటాయించగా, ఆ ఇంటిని పూర్తి స్థాయిలో సండ్రకు అవకాశం కల్పించారు. అనంతరం 2004లో జరిగిన ఎన్నికల్లో సండ్ర ఓటమి చెందారు. అనంతరం 2009లో పునర్వ్యభజనలో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గం వెళ్లి అక్కడ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వరసగా మూడు సార్లు టీడీపీ పార్టీ నుంచి విజయం సాధించారు. రెండు సార్లు టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికి సండ్ర వెంకటవీరయ్య టీడీపీ పార్టీలోనే ఉండిపోయారు. అప్పటి నుంచి ఆ క్వార్టర్స్ లోనే నివాసం ఉంటున్న సండ్ర మూడవ సారి గెలిచిన అనంతరం ఆయన 2020లో సీఎం కేసీఆర్ సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. దీంతో సండ్రకు మంత్రి పదవి ఆపర్ వచ్చిందని, కోట్లాది రూపాయలను గిఫ్ట్ గా ఇచ్చారని పుకార్లు షికార్లే సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. అంతలోనే ఖమ్మంలో తను 20ఏళ్లుగా నివాసం ఉంటున్న ఎన్ఎస్పీ క్వార్టర్స్ లోని ఎమ్మెల్యే క్యాంఫ్ కార్యాలయంను, కొంత పక్క ఖాళీల స్థలంను రెగ్యూలరైజ్ చేసేందుకు దరఖాస్తు చేసుకున్న సండ్రకు సీఎం కేసీఆర్ గిఫ్ట్ గా ఇచ్చారనే ప్రచారం జరుగుతోంది. ఆ సమయంలో నేరుగా ప్రభుత్వం జీవో కూడా విడుదల చేసింది.. ఆ సమయంలో విమర్శలు కూడా వచ్చాయి.. సండ్ర దానికి బదులు ఇవ్వలేకపోయారు కూడా..ఇంతలో..?



## ఇంటిని ఖాళీ చేయాలని సండ్రకు నోటీసులు ఇచ్చిన ఎన్ఎస్పీ అధికారులు

ఖమ్మం ఎన్ ఎస్ పీ లో గత రెండు దశాబ్దలకు పైగా సీనియర్ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ఉంటున్న నివాసాన్ని ఖాళీ చేయమని ఎన్ఎస్పీ అధికారుల ఆదేశాలు జారీ చేస్తూ నోటీసులు జారీ చేశారు. ఆయన నివాసాన్ని వేరే వాళ్లకు కేటాయించారని అందువల్ల ఖాళీచేయక తప్పని పరిస్థితి ఏర్పడిందని ఎమ్మెల్యేకు ఎన్ఎస్పీ అధికారులు చెప్పకోచ్చారు. దీంతో ప్రభుత్వం ఇచ్చిన లేఖను, జీవో కాఫీని సండ్ర చూపించినప్పటికి ఫలితం లెకపోయింది.. చివరికి రాష్ట్ర ప్రముఖులకు చెప్పుకున్న ఫలితం లేకపోయింది. మొత్తానికి రెండు రోజుల్లో క్వార్టర్స్ ను ఖాళీ చేయాల్సిన పరిస్థితి వచ్చిందని సండ్ర వెంకటవీరయ్య మీడియాకు తెలిపారు. ఎవరు ఇలా చేశారో..? నాకు తెలుసుని చెప్పకనే చెబుతున్నట్లు తెలుస్తోంది.. ప్రధాత, విధాతలే ఇదంతా చేస్తున్నారని ఆరోపణలు చేసినట్లుగా సమాచారం. అనేక మందికి వందల ఎకరాల భూములు ఉన్నా, కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నా వారి జోలికి వేళ్ళని అధికారులు తాను ఖమ్మం లో ఉంటున్న నివాసాన్ని ఖాళీ చేయాలనీ అనడం ,చాల దారుణమని , దుర్మార్గమని అంటున్నారు ఎమ్మెల్యే సండ్ర. తాను టీఆర్ యస్ లో చేరినప్పుడు కేసీఆర్ తనకు ఖమ్మంలో ఉంటున్న నివాసాన్ని రెగ్యూలరైజ్ చేశారని ప్రచారం జరిగిందని, ఇప్పటికైనా ఇది వాస్తవం కాదనే విషయాన్నీ ప్రజలు గ్రహించాలని అన్నారు .తాను పార్టీ మారింది నా నియోజకవర్గ అభివృద్ధి కోసం, ప్రజల బాగుకోసం, చేరనే తప్ప దేన్నీ ఆశించలేదన్నారు. అప్పుడు కూడా కొందరు కావాలనే తనపై తప్పుడు ప్రచారం చేశారని వాపోయారు. ఇప్పటికి సత్తుపల్లిలో మూడు సార్లు గెలిచినా తాను అక్కడ ప్రజల అభిమానంతో వారి అండదండలు, ఆదరణతోనేనని అన్నారు . అందుకే వాళ్ళకోసం కష్టపడటం, వారికీ ఏదైనా చేయాలనే తలంపుతోనే ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. సీఎం కేసీఆర్ కూడా నియోజకవర్గ అభివృద్ధికోసం సహకరిస్తున్నారని అందుకే కొన్ని పనులు చేయగలిగామని ఇంకా చేయాల్సిన పనులు ఉన్నాయని అన్నారు. సీఎం ను కలిసి అనేక మార్లు నియోజకవర్గ అభివృద్ధికోసం నిధులు అడిగానని సానుకూలంగా స్పందించారని సత్తుపల్లి ప్రజల అండ ,కేసీఆర్ దీవెనలు ఉన్నంతకాలం వారికీ సేవచేస్తానని ఎమ్మెల్యే సండ్ర పేర్కొన్నారు.

అయితే ఈ విషయంపై సండ్ర వర్గీయులు, సత్తుపల్లి పార్టీ నాయకులు ఇంటి స్వాధీనంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 20ఏళ్లుగా నివాసం ఉంటున్న సండ్ర వెంకటవీరయ్య ఇంటిని ఖాళీ చేయించడమేంటని..? కావాలనే కుట్రలు పన్నుతున్నారని సండ్ర అనుచరులు ఆరోపిస్తున్నారు. దీని ప్రతిఫలాన్ని అనుభవిస్తారని హెచ్చరిస్తున్నట్లు తెలుస్తోంది.

– అసలు జరిగిందేంటి..? రేపటి సంచికలో..?


విలేకర్లు కావలెను

www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది

అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుడా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
అసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం

ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్,
ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం
నేలకొండపల్లి, రఘునాధపాలెం,
కొణిజర్ల, మధిర, చింతకాని,
బోనకల్, ముదిగొండ,
ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి,
వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్‌చార్జ్‌లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.

సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

విలేకర్లు కావలెను

www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది

సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు,
నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక
ఆహ్వానం పలుకుతోంది. భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో
పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు
అసక్తి గల వారు సంప్రదించగలరు.

ఖాళీల వివరాలు
కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం రూరల్, లక్ష్మీదేవిపల్లి,
జూలూరుపాడు, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి,
పాల్వంచ టౌన్, పాల్వంచ రూరల్, దమ్మపేట,
భద్రాచలం టౌన్, భద్రాచలం రూరల్,
దుమ్ముగూడెం, చర్ల, పినపాక, కరకగూడెం,
ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్,
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు:
కొత్తగూడెం,భద్రాచలం, ఇల్లందు

సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565, 9010423030.





# త్వరలో జిల్లాలో సీఎం కేసీఆర్ పర్యటన...

- దేశానికే ఆదర్శంగా తెలంగాణ సంక్షేమ పథకాలు..
- కలెక్టరేట్, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలకు ప్రారంభోత్సవం...
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ఎమ్మెల్సీ తాత మధు

**భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 02 (విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని రైటర్ బస్తి ఎల్ఐసి ఆఫీస్ పక్కన నూతనంగా నిర్మించి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధు సోమవారం నాడు సందర్శించారు. ఈ సందర్భంగా



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు, దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా చేపట్టిన విధంగా తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ చేపడుతున్నారన్నారు, ఇక్కడి పథకాలను ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగడం మనకెంతో గర్వకారణమని అన్నారు, సీఎం కేసీఆర్ పాలనలో పేదవారికి ఆడబిడ్డ భారం కావద్దని ఆడపిల్ల పుడితే 13 వేలు, మగ పిల్లవాడు పుడితే 12 వేలు, ఉచిత విద్యతోపాటు ఆడపిల్ల ల వివాహం కోసం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలను అందిస్తున్న మనసున్న మహారాజు సీఎం కేసీఆర్ అన్నారు, పేదింటి యువతల పెండ్లి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలతో ఆర్థికంగా భరోసా కల్పిస్తూ సీఎం కేసీఆర్ పెద్దన్నగా నిలుస్తున్నారన్నారు, రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలతో పేదల కన్నీటిని తుడుస్తున్నారని వారి గుండెలలో కొలువైన దైవం సీఎం కేసీఆర్ అని అన్నారు, పోడు భూములకు పరిష్కారం చూపిన సీఎం కేసీఆర్ ఏజెన్సీ ప్రాంతంలో పోడు భూములకు శాశ్వత పరష్కారం చూపుతున్నారన్నారు, ఏజెన్సీ ప్రాంతంలో పోడు రైతులకు పట్టాలు లేకపోవడం వల్ల ప్రతీక ఇబ్బందులు ఎదురవుతున్నాయి వాటిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించి దాని ప్రకారం ఇప్పుడు సర్వే జరుగుతుంది అన్నారు, సీఎం కేసీఆర్ చేతుల మీదుగా పోడు రైతులందరికీ పట్టాలిస్తామన్నారు, దేశంలోనే అత్యంత బలమైన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అన్నారు, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో పార్టీ కార్యాలయాలను నిర్మించింది అన్నారు, కార్యకర్తల సమస్యలు తెలుసుకోవడానికి జిల్లా కేంద్రానికి వచ్చిన వారికి కార్యాలయం అండగా ఉంటుందని తెలిపారు, వీటి ప్రారంభోత్సవం తర్వాత ఏకపాటి కార్యక్రమాలు కార్యకర్తల సమావేశాలు వీటిలోనే ఏర్పాటు చేస్తామన్నారు, కార్యకర్తలకు అవగాహన సదస్సులు కూడా నిర్వహిస్తామన్నారు, పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం సైతం ఏర్పాటు చేశారు. పరిసర ప్రాంతాలలో వివిధ రకాల చెట్లను నాటేదందుకు ఏర్పాటు చేస్తున్నారు, గులాబీ కలర్‌లతో నూతన అంగులతో పార్టీ కార్యాలయాన్ని సిద్ధం చేశారు.

ఈ కార్యక్రమంలో రేగా పిఏలు చందా హరికృష్ణ, మహేశ్వరం సాయినాథ్, కర్నె మురళి, బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు అన్వర్, పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు యాంపాటి సందీప్ రెడ్డి, యూత్ నాయకులు సుగ్యాల శ్రీకాంత్, గుమ్మడి వెల్లి సాయి, తదితరులు పాల్గొన్నారు.







# విద్యతోనే గిరి బిడ్డల వికాసం...

- గురుకులల్లో కార్పొరేట్ కు దీటైన విద్య ....
- గిరిజన విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలోను రాణించాలి....
- ఇంటర్ సొసైటీ లీగ్ క్రీడలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ రేగా

**మణుగూరు, డిసెంబర్ 02 (విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం లోని కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్ మైదానం నందు సోమవారం భద్రాచలం ఐటీడీఏ ఆధ్వర్యంలో నేటి నుంచి నాలుగు రోజులపాటు జరగనున్న రాష్ట్రస్థాయి ఇంటర్ సొసైటీ లీగ్ క్రీడలను ముఖ్యఅతిథిగా హాజరై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ %ు% పినపాక శాసనసభ్యులు %ు% భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ప్రారంభించారు, ముందుగా పాఠశాల ప్రాంగణానికి చేరుకున్న తర్వాత విద్యార్థులు ఘన స్వాగతం పలికారు అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించి, ఉన్నత అధికారులు క్రీడాకారుల మార్చ్ ఫాస్ట్ ద్వారా గౌరవ వందనాన్ని స్వీకరించారు, అనంతరం జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు,

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ...విద్యతోనే గిరిజన బిడ్డలకు వికాసం కలుగుతున్నదని అన్నారు, ఇందుకోసం సీఎం కేసీఆర్ రాష్ట్రంలో విద్య వైద్యానికి పెద్ద పీట వేశారని గుర్తు చేశారు, విద్య ఆవశ్యకతను గుర్తించిన సీఎం కేసీఆర్ రాష్ట్రంలో 1000కి పైగా గురుకులాలను ఏర్పాటు చేశారని, కార్పొరేటుకు దీటుగా నాణ్యమైన విద్యనందిస్తున్నారని గుర్తు చేశారు, విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, చదువుతోపాటు క్రీడాలలోనూ రాణించాలని సూచించారు, క్రీడలలో గెలుపు ఓటములు సహజమని అన్నారు, ఓటమిని కూడా స్ఫూర్తిగా తీసుకోవాలని చూశారు, ప్రభుత్వం కనిపిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని గిరిజన విద్యార్థులు ఉన్నత శిఖరాలను అవరోధించాలని ఆకాంక్షించారు, తెలంగాణలోని గిరిజన విద్యార్థుల ప్రగతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వనమా వెంకటేశ్వరరావు , ఖమ్మం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు %ు% ఎమ్మెల్సీ తాత మధు, జిల్లా పరిషత్ చైర్పర్సన్ కోరం కనకయ్య , రాష్ట్ర ఉన్నత అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు,



# వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ వినతి పత్రం

**(ఖమ్మం-విజయం న్యూస్):** వికలాంగుల హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఖమ్మం నగరం ధర్నా చౌక్ లో వికలాంగులు అందరు నిరసన తెలియజేశారు . వారు మాట్లాడుతూ వికలాంగులకు పెన్షన్ 6000 వరకు పెంచాలి . వికలాంగుల శాఖలు మహిళా శిశు సంక్షేమ శాఖ నుండి విడదీయాలి . మరియు ఇండ్ల ప్లాట్లు కానీ లేదా డబల్ బెడ్రూమ్స్ అయినా ఇవ్వాలి. బ్యాక్ లాగ్ పోస్టులు



వెంటనే అమలు చేయాలి. వికలాంగుల చట్టం 2016 పూర్తిగా అమలు చేయాలి. వికలాంగులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి ప్రత్యేకంగా వికలాంగుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. వికలాంగుల బంధు అమలు చేయాలి మా వికలాంగుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని. లేనిపక్షంలో రాష్ట్రరోకలు, ధర్నాలు, ర్యాలీ లు , నిరసనలు చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బొజ్జ జీవరత్నం, గౌరవ అధ్యక్షులు వేముల ఉపేందర్, ప్రధాన కార్యదర్శి గుడిబండ సురేష్, రాష్ట్ర నాయకులు పాలకిత సీతారాములు, ముదిగొండ మండల అధ్యక్షుడు ఇనిప ఉపేందర్, చింతకాని మండల అధ్యక్షులు మోరం నాగేశ్వరరావు, కమిటీ మెంబర్ ఎన్ వెంకట్, ముదిగొండ మండల ఉపాధ్యక్షులు జి. రాంబాబు, కూసుమంచి కమిటీ మెంబర్ ఇరుగు రంగ, కూసుమంచి మండల అధ్యక్షులు తాడేటి మల్లికార్జునరావు , కూసుమంచి మండల కోశాధికారి అడప వీరభద్రం, కూసుమంచి కమిటీ మెంబర్ ఓర్పు రామారావు తదితరులు పాల్గొన్నారు . మహాజన సోషలిస్ట్ పార్టీ నుండి బచ్చలకూర వెంకటేశ్వర్లు , ఏపూరి వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ నుండి తురుగంటి అంజయ్య సంఘీభావం తెలిపారు .

# ఖమ్మం లకారం ట్యాంక్ బండ్‌పై గౌడ సంఘం ఆధ్వర్యంలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**(ఖమ్మం -విజయం న్యూస్):** ఖమ్మం లకరం ట్యాంక్ బండ్ మీద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం దగ్గర సీఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం గౌడ సంఘం ఆధ్వర్యంలో చెయ్యడం జరిగింది. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహని హైదరాబాద్ ట్యాంక్ బండ్ మీద పెట్టటానికి ఆదేశాల ఇచ్చినందుకు.. సీఎం కెసిఆర్, మంత్రులు కేటీర్, శ్రీనివాస్ గౌడ్ లకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అమరగాని వెంకటేశ్వర్లు గౌడ్, టింబర్ డిపో అధ్యక్షులు చిత్తలూరి నర్సయ్య గౌడ్, అడ్వకెట్ జేఏసీ బిచ్చల తిరుమల రావు గౌడ్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ బోయినపల్లి లక్ష్మణ్ గౌడ్, గౌడ్ సంగం నాయకులు తోడుపునూరి సత్య



గౌడ్, తొడుపు నూరి దానయ్య గౌడ్, ముదిగొండ మండలం టీఆర్ఎస్ ప్రధాన కార్యాదర్శి గడ్డం వెంకటేశ్వర్లు గౌడ్, గడ్డం శ్రీనివాస్ గౌడ్, ఊడుగు శ్రీనివాస్ గౌడ్ గోపా జిల్లా అధ్యక్షులు గుడిదా శ్రీనివాస్ గౌడ్, పోతగాని కృష్ణారావు గౌడ్, చామకూరి వెంకటనారాయణ గౌడ్, జడల నగేష్ గౌడ్, కందుల వీరేందర్ గౌడ్, తొండల సత్యనారాయణ గౌడ్,మారగని సుదర్శన్ గౌడ్,పోతగాని వీరన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానాసుపత్రిలో పేద ప్రజలకు
# మెరుగైన సేవలందించాలి

- ఎమ్మెల్సీ తాతామధుసూదన్, కలెక్టర్
- ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం

**ఖమ్మం, డిసెంబర్ 2(విజయంన్యూస్):** జిల్లా ప్రధాన ఆసుపత్రిలో పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ అన్నారు. శుక్రవారం జిల్లా ప్రధాన ఆసుపత్రిలో చైర్మన్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రత్యేక గదులు, ఆరోగ్యశ్రీ వార్డు, ఏఎంసి వార్డు పునర్నిర్మాణం, మైనర్ ఓటి ఏర్పాటు, టాయిలెట్ బ్లాకుల మరమ్మతులు, పాత బ్లాకు రూఫ్ లీకేజీల మరమ్మత్తులు, వివిధ విభాగాల అభివృద్ధి విషయమై చర్యల గురించి చర్చించారు. ఆసుపత్రిలో వివిధ విభాగాల ద్వారా అందుతున్న సేవలు గురించి ఆయా



విభాగాల వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ, ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సిబ్బంది మెరుగ్గా పనిచేస్తూ పేద ప్రజలకు సేవలు అందించాలన్నారు. ఎంసిహెచ్ భవనం పై అంతస్తు మంజూరు కొరకు మంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.క్యాథలాబ్ ద్వారా 15 ఏంజియో ప్లాస్టీ, 50 ఏంజియోగ్రామ్, 357 ఆరోగ్యశ్రీ కేసులు చేపట్టారన్నారు. వెల్ నెస్, ఆయుష్ కేంద్రాలకు భవన నిర్మాణానికి ఆసుపత్రి అవసరాలకు పోను మిగులు స్థలం ఉంటే కేటాయింపు చేయాలన్నారు. ఐపి, ఓపి జనరల్ విభాగంలో మాన్యువల్‌గా జరుగుతున్నట్లు, ఆన్లైన్‌లో చేపట్టేలా చూడాలన్నారు. సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి అన్ని జిల్లాల్లో వైద్య కళాశాలలు, నర్సింగ్ కళాశాలలు మంజూరు చేసినట్లు, అనుబంధ ఆసుపత్రుల అభివృద్ధికి చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. వచ్చే ఆకాడమిక్ సంవత్సరం నుండి వైద్య కళాశాల తరగతులు ప్రారంభం కానున్నట్లు, పేదవారికి ఇది మంచి అవకాశమని అన్నారు. ప్రజల ఆరోగ్య విషయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ కృషి చేస్తున్నట్లు, ఇది భవిష్యత్తులో కొనసాగాలన్నారు. వైద్య రంగంలో దేశానికి రోల్ మోడల్ గా ఖమ్మం ఆసుపత్రి కావాలన్నారు. ఆసుపత్రికి ప్రజాప్రతినిధుల సంపూర్ణ సహకారం ఉంటుందని ఆయన అన్నారు.

సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, ప్రధాన ఆసుపత్రిలోని క్యాథలాబ్ లో హృద్రోగులకు స్టెంట్ లు అమరిస్తున్నట్లు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆసుపత్రిలో అందుతున్న సేవల గురించి విస్తృత ప్రచారం కల్పించాలని, పేద ప్రజలు ప్రయివేటు ఆసుపత్రులకు పోయి, ఆర్థికంగా నష్ట పోకుండా చూడాలని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమ నిర్వహణకు అన్ని విధాలుగా సిద్ధ పడాలన్నారు. అన్ని రకాల విభాగాల్లో మెరుగైన సేవలు అందించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఏవో డా. రాజశేఖర్ గౌడ్, డా. రామునాయక్, డా. అమర్ సింగ్, డా. కృపా ఉషశ్రీ, డా. సీతారాం, డా. చైతన్య, వివిధ విభాగాల హెచ్ఓడిలు, అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దళితబంధు పథక లబ్దిదారులకు
# యంత్రాలు పంపిణి చేసిన కలెక్టర్

**ఖమ్మం, డిసెంబర్ 2:** చింతకాని మండలం, నేరడ గ్రామానికి చెందిన బి. వెంకన్న, ఎం. భూలక్ష్మి, జి. శాంతి కుమారి లకు దళితబంధు పథకం ద్వారా మంజూరయిన వరికోత యంత్రాన్ని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ శుక్రవారం కలెక్టరేట్ వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేయి ఎకరాలకు ముందస్తుగా ఆర్డర్లు పొందాలని అన్నారు. వరి కోత ఏ ఏ ప్రాంతాల్లో చేపడితే దూర ప్రాంతాలైన అక్కడికి వెళ్ళాలని ఆయన తెలిపారు. లబ్దిదారులే డ్రైవర్ గా నిర్వహణ చేసుకోవాలని ఆయన అన్నారు. యంత్రం పంపిణీ చేసిన వారు శిక్షణ ఇవ్వాలన్నారు.




## టీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు ఇచ్చిన
# హామీలను వెంటనే పరిష్కరించాలి

- ఖమ్మం నగరంలో సీపీఎం పాదయాత్ర
- హాజరైన సీపీఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు పోతినేని

**(ఖమ్మం-విజయంన్యూస్):** ఖమ్మం నగరంలో ఈరోజు సీపీఎం పార్టీ



ఆధ్వర్యంలో పాదయాత్ర ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ పాదయాత్ర కొనసాగింది. ఈ పాదయాత్రకు భారీ స్పందన వచ్చింది. ఈ సందర్భంగా పలువురు తమ సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. ఖమ్మం టూ పరిధిలోని రేవతి సెంటర్ నుంచి తమిళ సెంటర్ వరుకు పాదయాత్ర కొనసాగింది. పాద యాత్రను ప్రారంభించిన అనంతరం సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం ఇళ్ళు ఖమ్మం నియోజకవర్గంలో అర్హత కలిగినవారికి అందిరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆరు వేల డబుల్ బెడ్ రూం ఇళ్ళు ఖమ్మం నియోజకవర్గంలో పెండింగ్ లో వున్నాయని తెరాసా ప్రజా ప్రతినిధులు ప్రజలకు సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు. సొంత స్థలం వున్న వారికి ఇల్లు కట్టుకోవడానికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రతి సందర్భంలోనూ మూడు లక్షలు ఇస్తామని ఒకసారి, ఐదు లక్షలు ఇస్తామని ఒకసారి చెప్పడం తప్ప ఆచరణలో మాత్రం ఇంతవరకు చిల్లిగవ్వ కూడా మంజూరు చేయలేదు అని విమర్శించారు. ఖమ్మం నగరంలో అర్హత కలిగినవారికి పెన్షన్లు ఇవ్వడంలో తాత్సారం చేస్తున్నారు అని, పెన్షన్లు విషయంలో రాజకీయ నాయకులు తల దూరుస్తురని , రాజకీయాలకు అతీతంగా పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 57 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్లు ఇస్తామని ఇచ్చిన ప్రభుత్వ హామీ ఏమైంది అని ప్రశ్నించారు. గత కొన్ని సంవత్సరాలుగా రేషన్ కార్డులు ఇవ్వకుండా ఆన్లైన్ నమోదు పేరుతో కాలయాపన చేస్తున్నారు అని వెంటనే రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖమ్మం నియోజకవర్గంలో ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలపై తెరాసా ప్రజా ప్రతినిధులు దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కాకపోతే రాబోయే కాలంలో నిరంతరం ప్రజా సమస్యలపై దశలవారీగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు నర్రా రమేష్,ఆర్. ప్రకాష్, ఎండీ గౌస్, భద్రం, వెంకన్న, బి ఉపేంద్ర , జె వెంకన్న బాబు, ఎన్.కుమారి, హుస్సేన్, వాసు, సూర్యం, రవీంద్ర, జలగం అనిల్ కుమార్, సాయి, కృష్ణవేణి, కనకదుర్గ, మల్లికార్జున్ రెడ్డి, రాజేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ఉద్యోగాల ఎంపిక గ్రౌండ్‌ను పరిశీలించిన సీపీ

- ఎక్కడ ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశం

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్):** శారీరిక సామర్థ్య పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పకడ్బందిగా చేపడుతునట్లు పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు. ఎస్సై, కానిస్టేబుళ్ల స్థాయి పోలీస్ ఉద్యోగాల ఎంపికలో భాగంగా కీలకమైన ఫిజికల్ ఎఫీషియెన్సీ టెస్ట్(పీఈటీ), ఫిజికల్ మెజర్‌మెంట్ టెస్ట్ (పీఎంటీ) డిసెంబరు 8 వ తేదీ నుండి ఖమ్మం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్స్ లో ప్రారంభమవుతున్న నేపథ్యంలో పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో చేస్తున్న ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ సందర్శించి పరిశీలించారు. జిల్లాలో దాదాపు 25 వేల మంది అభ్యర్థులు ఈవెంట్లకు హాజరవుతున్న నేపథ్యంలో అభ్యర్థులందరూ రిక్రూట్మెంట్ బోర్డు సూచించిన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు. రిక్రూట్మెంట్ బోర్డు అభ్యర్థులకు కేటాయించిన తేదీలలో హాజరు కావాలని, వారి డాక్యుమెంట్స్ పరిశీలన ఆనంతరం పురుష అభ్యర్థులకు 1,600 మీటర్లు, మహిళ అభ్యర్థులకు 800 మీటర్ల పరుగు నిర్వహిస్తారని, నిర్ణీత సమయంలో పరుగు పూర్తి చేసిన వారందరికి "ఎత్తు" కొలుస్తారని తెలిపారు. నిర్ణీత ఎత్తు ఉన్న వారిని తదుపరి లాంగ్



జంప్, షాట్ పుట్ పోటీలకు అనుమతిస్తారని తెలిపారు. పూర్తిగా డిజిటల్ ఎక్విప్‌మెంట్స్‌తో నిర్వహించే ఈవెంట్స్ కు ప్రతి అభ్యర్థికి బయోమెట్రిక్ తర్వాత చేతికి డిజిటల్ ఆర్ఎఫ్ ఐడీ బ్యాండ్స్ అటాచ్ చేస్తారని తెలిపారు. ఫిజికిల్ ఈవెంట్స్ చేసే మైదానాల్లో ఇంటర్‌నెట్ అందుబాటులో ఉంచడంతో పాటు సీసీ కెమెరాలు, బారీగేట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

# రాష్ట్రంలో బిజెపిని ఓడించడమే ప్రధాన లక్ష్యం

- అన్ని నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతంపై దృష్టి
- గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి
- కమ్యూనిస్టుల జోలికి వస్తే తాట తీస్తాం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

**ఏన్కూరు, డిసెంబర్ 2(విజయం న్యూస్):** మతతత్వ పార్టీ బిజెపిని ఓడించడమే తమ ప్రధాన లక్షమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ఏనుకూరులో ఆ పార్టీ వైరా నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 5 మండలాల నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని రాష్ట్ర కార్యదర్శి కోణంనేని సాంబశివరావుకు, పువ్వాడ నాగేశ్వరరావుకు ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ పరిస్థితులను బట్టి అంశాల వారీగా టిఆర్ఎస్ తో పొత్తు ఉంటుందని, ఒకవేళ పొత్తు ఉన్న లేకపోయినా అన్ని నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతం పైన దృష్టి పెడతామని, అందుకు పాదయాత్రలు సైతం నిర్వహిస్తామన్నారు. కమ్యూనిస్టు పార్టీలు అమ్ముడుపోయే పార్టీలు అని ఎవడైనా అంటే వారి తాటతీస్తామని కూనంనేని హెచ్చరించారు. మెడలు వంచి, కొమ్ములు విరిచి పోరాటం చేసే వీరులం కమ్యూనిస్టులం అని అన్నారు. కేంద్రంలోని బిజెపి పాలకులు ప్రతిపక్షాల గొంతును నొక్కుతున్నాయని, రాజ్యాంగ వ్యవస్థలను తమ స్వార్థానికి



ఉపయోగించుకుంటున్నాయని, ప్రతిపక్షాలపై దాడులు చేస్తున్నాయని, ప్రతిపక్ష ప్రభుత్వాలను కూల్చి వేస్తున్నాయని, మతతత్వ పార్టీలకు ఇక్కడ చోటు లేదని అన్నారు. బిజెపిని ఓడించటమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. తమను అరెస్ట్ చేసినప్పుడు స్పందించని గవర్నర్ షర్మిల విషయంలో ఎలా స్పందించిందని ప్రశ్నించారు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని అన్నారు. గవర్నర్ తన పరిధి దాటిపోయారని విమర్శించారు. ఈ సభలో సిపిఐ జాతీయ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావుతో పాటు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంత్ రావు, భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, మహమ్మద్ మౌలానా, దొండపాటి రమేష్, దండి సురేష్, విజయబాయి, ఎర్ర బాబు, జాగర్లమూడి రంజిత్ కుమార్, అమరనేని వీరభద్రం, మేడ భూషయ్య, సీతామహాలక్ష్మి, శివకృష్ణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.






## పోలీసులకు సవాలు
# విసురుతున్న దొంగలు

**తిరుమలాయపాలెం, నవంబర్ 2 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో ఉన్న డిసిసిబి బ్యాంకులో పలుమార్లు దొంగలు చోరీకి పాల్పడ్డారు గతంలో పోలీస్ స్టేషన్ కు అతి సమీపంలో ఉన్న వెంకటేశ్వర్లు షాపులో దొంగతనాలకు పాల్పడి 18 వేల రూపాయలను సిగరెట్ ప్యాకెట్లను ఎత్తుకెళ్లిన విషయమై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు మండల కేంద్రాల్లోని పలువురు నివాసాలలో చోరీకి ప్రయత్నించినట్టు అంతే కాకుండా మండలంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో చోరీకి ప్రయత్నాలు చేశారని గ్రామస్తులు తెలిపారు ఇటీవల వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు డిసిసిబి బ్యాంకులో దొంగల ముఠా దొంగతనాలకు పాల్పడ్డారు మొదట సారి చోరీ ప్రయత్నం కిటికీ ఇనుప రాడ్లను విరగగొట్టి లోపలికి చొరబడి ఏటీఎం మిషన్ తెరచి చోరీకి ప్రయత్నించిన విషయం విధితమే ఇలా ఉండగా గురువారం రాత్రి ప్రధాన గేటు నుండి వెళ్లి తూర్పు దిక్కున ఉన్నటువంటి తలుపులు బేడాలను ధ్వంసం చేసి నగదు దొంగలించే ప్రయత్నం చేసి విఫలమయ్యారు చోరీకి ప్రయత్నించిన దొంగలు ముఖానికి మాస్కులు ధరించి బ్యాంకు లోపలికి చొరబడినట్లు బ్యాంకు లోపల స్ట్రాంగ్ రూమ్ తెరిచే ప్రయత్నం చేసి విఫలమయ్యారని గుర్తించారు మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ పరిధిలోని పలుమార్లు దొంగలు దొంగతనాలకు పాల్పడటం పోలీసులకు సవాలు గా మారిందని మండలంలోని ప్రజలు ఆందోళన చెందుతున్నారు ఒకే బ్యాంకులో రెండుసార్లు చోరీకి గురి కావడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి బ్యాంకుల్లో నగదు బంగారం నిలువ చేసుకున్న ఖాతాదారులు మా సొమ్ముకు భద్రత ఉంటుందా లేదా అని ఆందోళన చెందుతున్నారు ఈ విషయమై పోలీస్ అధికారులు సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించి దొంగల ముఠాలకు చెక్ పెట్టాలని ఖాతాదారులు, ప్రజలు, సిబ్బంది అన్నారు సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్, పిఏసిఎస్ చైర్మన్ చావా వేణుగోపాలకృష్ణ, కూసుమంచి సబ్ ఇన్స్పెక్టర్ రమేష్, సీఈఓ శ్రీనివాసరెడ్డి పరిశీలించారు తిరుమలయపాలెం ఏఎస్ఐ రాఘవయ్య, కానిస్టేబుల్ రామకృష్ణ, హరికృష్ణ పరిశీలన సమయములో ఉన్నారు

## నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

**ఖమ్మం:** తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం ఉ మ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఖమ్మం, కొణిజర్ల, కొత్తగూడెం మండలాల్లోని పలు గ్రామాలను సందర్శిస్తారన్నారు. ఆయా గ్రామాల్లో జరిగే వివాహాది శుభ కార్యక్రమాలు, అయ్యప్ప స్వాముల పడిపూజ మహోత్సవాలు, గృహప్రవేశ వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. కావున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.








# కన్నీటి పర్యంతమైన సీఎల్పీనేత

- ఐతం పాడే మోసిన భట్టి విక్రమార్క
- అశ్రునయనాలతో ఐతం అంతిమయాత్ర
- అంతిమయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు



**(ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్):** స్వాతంత్ర సమరయోధులు, తామర పత్ర గ్రహీత కాంగ్రెస్ నాయకులు, ఐతం వెంకటేశ్వరరావు మృతి పట్ల మధిర శాసనసభ్యులు, శాసనసభ పక్ష నేత మల్లు భట్టి విక్రమార్కతీవ్ర దిగ్భ్రాంతి చెందారు. గురు సమానులైన ఐతం వెంకటేశ్వరరావు హఠా



న్మరణం భట్టి విక్రమార్కను కలిసివేసింది. హుటాహుటిన ఢిల్లీ నుంచి ఖమ్మం చేరుకొని ఖమ్మంలో ఉన్న ఐతం వెంకటేశ్వరరావు పార్థివ దేహానికి నివాళులర్పించారు. ఐతం వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వారి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేస్తూ ధైర్యం చెప్పారు. ఐతం వెంకటేశ్వరరావు తన గురు సమానులని, మొదటి నుంచి తనకు తోడుగా ఉన్నారని జ్ఞాపకాలు గుర్తు చేసుకుని కన్నీటి పర్యంతమయ్యారు. ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవను ఎవరు మరవలేరని అన్నారు.

నాతో పాటు కుటుంబం ఆయనకు రుణపడి ఉంటామని అన్నారు. ఐతం లేని ఈరోజు నాకు తీరని లోటుగా ఉందని అన్నారు. ఆయన నాకు ఎంతో ధైర్యమిచ్చారని, రాజకీయ ఓనమాలు నేర్పారని, గెలుపు, ఓటముల ఫలితం ఎలా ఉంటుందో వివరించేవారని అన్నారు. అనంతరం ఐతం వెంకటేశ్వరరావు అంతిమయాత్రలో పాల్గొన్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అంతిమయాత్ర మొత్తం పాడెను మోశారు. అంతిమయాత్ర చివరి వరకు ఉండి అంతమదానసంస్కారాలు చేయించారు. అలాగే ఈ కార్యక్రమంలో ఏ.కే. రామారావు, డీసీసీ అధ్యక్షుడు పువ్వాల దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరావు, పుచ్చకాయల వీరభద్రం, మిక్కిలినేని నరేందర్. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజా సేవలో “నామ” దిట్ట

- నామ అంటే ఓ ధైర్యం..భరోసా
- నామాను గుండెల్లో పెట్టుకుని కాపాడుకోవాలి
- బడుగుల జీవితాల్లో వెలుగులు
- ఎంపీ నామ సిఫార్స్ తో 66 మందికి మంజూరైన రూ.29.15 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కూరాకుల, నల్లమల

**ఖమ్మం, డిసెంబర్ 2:** ఆర్థిక భరోసాతో బడుగుల జీవితాల్లో నూతన వెలుగులు నింపుతున్న ఎంపీ నామ నాగేశ్వరరావును గుండెల్లో పెట్టుకుని కాపాడుకోవాలని డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం పేర్కొన్నారు. ఎంపీ నామ సిఫార్స్ తో ఖమ్మం, అశ్వారావుపేట, కొత్తగూడెం, మధిర, పాలేరు సత్తుపల్లి, వైరా నియోజకవర్గాలకు చెందిన 66 మంది



లబ్ధిదారులకు మంజూరైన రూ. 29 లక్షల 15 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావుతో కలసి కూరాకుల లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కూరాకుల మాట్లాడుతూ నామా అంటే పేద కుటుంబాలకు ఒక ధైర్యం, భరోసా అన్నారు. మనకు నామ అండగా ఉన్నారనే భరోసా పేద వర్గాల్లో బలంగా ఉందన్నారు. ‘కష్టాల్లో ఉన్నాను.. ఆదుకోండి ‘ అని అడిగితే చాలు వెంటనే స్పందించి, సాయం చేసే హృదయం నామాది అన్నారు. ఆయన ఎంపీగానే కాకుండా తన తండ్రి నామ ముత్తయ్య పేరిట స్థాపించిన ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవలు అద్భుతమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వద్ద ఎంతో పలుకుబడి ఉన్న నామా లాంటి ప్రజా నాయకుడు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు లభించడం జిల్లా ప్రజల అదృష్టమన్నారు. ప్రజా సేవలో నామ దిట్ట అన్నారు. రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నామ ఆఫీస్ కు పోతే పనులు త్వరగా జరుగుతాయనే భరోసా ప్రజల్లో బలంగా ఉందని అన్నారు. ప్రతి వారం క్యాంప్ ఆఫీస్ లో పెద్ద ఎత్తున సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ ఇందుకు నిదర్శమన్నారు. రాజకీయాలకతీతంగా పనులు జరుగుతుండడంతో ప్రజలు క్యాంప్ ఆఫీస్ కు పెద్ద ఎత్తున వస్తున్నారని అన్నారు. బడుగు, బలహీన వర్గాల వారికి నామ అందిస్తున్న సేవలు అద్భుతంగా ఉన్నాయని సర్వత్రా వినిపించడం గర్వకారణమన్నారు. నేడు కేసీఆర్ వల్ల ప్రతి కుటుంబం ఏదో సంక్షేమ పథకం కింద లబ్ధిపొందుతుం దన్నారు. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పరుగులు తీయిస్తున్న కేసీఆర్ , జిల్లా అభివృద్ధి ప్రదాత ఎంపీ నామను రానున్న కాలంలో గుర్తు పెట్టుకుని, కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రం యావత్ దేశానికి మాడల్గా మారిందన్నారు. తెలంగాణ ఆచరిస్తుంటే దేశం వాటిని అనుసరిస్తుందని, ఇదంతా కేసీఆర్ వల్లనే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు



తోటకూరి పిచ్చయ్య, వంకాయలపాటి లచ్చయ్య, ఎర్రుపాలెం, వైరా, చింతకాని ఎంపీపీలు దేవరకొండ శిరీష, వేల్పుల పావని, కోపూరి పూర్ణయ్య, వైరా జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, దిశ కమిటీ సభ్యులు గారపాటి సూర్యనారాయణ, చింతలచెర్వు లక్ష్మి, కొండబాల వెంకన్న, టీఆర్ఎస్ వైరా, సింగరేణి మండలాల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, తోటకూరి రాంబాబు, వైరా ఆత్మ కమిటీ చైర్మన్ కోనూరి శ్రీనివాసరావు, కనకమేడల సత్యనారాయణ, పమ్మి హన్మంతరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రసూల్,పార్టీ చంద్రుగొండ మండల ఉపాధ్యక్షులు భూపతి శ్రీనివాసరావు, టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, పార్టీ నాయకులు తన్నీరు రవికుమార్, బత్తుల శ్రీనివాసరావు, భారత రాంబాబు, దేవరపల్లి చిరంజీవి, వనమాల సూరిబాబు, పార్టీ మధిర నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ తన్నీరు హరీష్, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేశ్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణప్రసాద్, భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేందుకే తొలిమెట్టు

- సమీక్షా సమావేశం లో అధికారులకు సూచించిన కలెక్టర్

**ఖమ్మం, డిసెంబర్ 2(విజయం న్యూస్):** విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేందుకు తొలిమెట్టు కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ప్రజ్ఞ సమావేశ మందిరంలో విద్యాధికారులు, తొలి మెట్టు నోడల్ అధికారులతో తొలి మెట్టు కార్యక్రమంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాథమిక విద్య, పాఠశాల విద్యకు పునాది లాంటిదని అన్నారు. విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాలతో పాటు తరగతికి సంబంధించిన అభ్యాసన ఫలితాలు సాధించేలా కృషి చేయాలని అన్నారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు 44,486 మంది విద్యార్థులు ఉన్నట్లు ఆయన తెలిపారు. జిల్లా స్థాయిలో 84 మంది మండల రిసోర్స్ పర్సన్ కు, మండల స్థాయిలో 2,293 మంది ఉపాధ్యాయులకు తొలి మెట్టు కార్యక్రమ అమలుపై శిక్షణ ఇచ్చినట్లు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులకు కార్యక్రమ అమలు పర్యవేక్షణకు అవగాహన కల్పించినట్లు ఆయన అన్నారు. ప్రాథమిక స్థాయి పిల్లలు, అక్షరాలను గుర్తించడం, పదాలు చదవడం, బేసిక్ మ్యాథ్స్ పై పట్టు సాధించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక పిల్లవాడు చక్కగా చదువుకోవాలి, రాయాలి అదేవిధంగా బేసిక్ మ్యాథ్స్ తెలిసేలా ఈ కార్యక్రమ కార్యాచరణ చేయాలన్నారు. చదువులో వెనుకబడి ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రాథమిక అభ్యసన వైపు తీసుకువెళ్లాలని కలెక్టర్ సూచించారు. స్వల్పకాలిక లక్ష్యాలను ఏర్పరచుకొని వందశాతం సాధనకు చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధ్యాయులు పాఠశాల ప్రణాళికను ఏర్పరచుకొని, ప్రదర్శన పాఠాలను చేపట్టాలని, సంబంధిత సబ్జెక్టు లో నైపుణ్యం పొందాలని కలెక్టర్ అన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, సిఎంఓ రాజశేఖర్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ రామకృష్ణ, ఏఎంఓ రవికుమార్, మండల విద్యాధికారులు, తొలి మెట్టు నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర అమెరికా తెలుగు సంఘం(తానా)మాజీ అధ్యక్షులు ఎన్నారై ప్రతినిధి తాళ్లూరి జయ శేఖర్‌కి ఘన స్వాగతం పలికిన కామిరెడ్డి శ్రీలత,రామ కొండారెడ్డి దంపతులు

**బూర్గంపహాడ్, డిసెంబర్ 02(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లక్ష్మీపురంలోని మండల జడ్పీటిసి కామిరెడ్డి శ్రీలత, రామ



కొండారెడ్డి దంపతులను శుక్రవారం నాడు ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా)మాజీ అధ్యక్షులు ఎన్నారై ప్రతినిధి శ్రీ తాళ్లూరి జయ శేఖర్ వారి స్వగృహానికి విచ్చేసి మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన ఊరు మనబడి కార్యక్రమానికి మండలంలోని ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి సహాయ సహకారాలు అందించాలని వారిని పలువురు ప్రజా ప్రతినిధులు సూచించారు. అభివృద్ధిలో తను ఎప్పుడు ఎల్లవేళలా అండగా ఉంటానని తన సహాయ సహకారాలు ఉంటాయని తను కూడా భాగస్వామి అవుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు,ఇరవెండి మాజీ ఎంపీటీసీ వల్లూరిపల్లి వంశీకృష్ణ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోతిరెడ్డి గోవింద్ రెడ్డి,బిట్రు సాయిబాబు,చుక్క బాలాజీ, లక్ష్మీపురం వార్డు సభ్యులు పాలం దివాకర్ రెడ్డి, తాళ్లూరి శ్రీహరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హత కల్గిన ప్రతి ఒక్కరికి హక్కు కల్పించండి

- వీడియో కాన్ఫరెన్స్‌లోఅధికారులకు సూచించిన డిప్యూటీ ఈసీ

**ఖమ్మం, డిసెంబర్ 2(విజయం న్యూస్):** ప్రత్యేక ఓటర్ సవరణ జాబితా -2023 రూపకల్పనలో అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో పేర్లు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేష్ కుమార్ వ్యాస్ తెలిపారు. శుక్రవారం ఢిల్లీ నుండి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేష్ కుమార్ వ్యాస్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో, జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేష్ కుమార్ వ్యాస్ మాట్లాడుతూ, ప్రత్యేక ఓటర్ సవరణ జాబితా -2023 రూపకల్పనలో భాగంగా అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో పేర్లు నమోదు చేసుకునేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ఓటర్ నమోదు కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలన చేసి అర్హులకు ఓటు హక్కు కల్పించాలని, విద్యాసంస్థల్లో విద్యార్థులు అందరూ తమ పేరును నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, చేర్పులు, మార్పులు చేసి తుది ఓటర్ జాబితా పకడ్బందీగా తయారు చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, 2022 నవంబర్ 9 నుండి 30 నవంబర్ వరకు రాష్ట్ర వ్యాప్తంగా 1,49,975 ఫారం -6 దరఖాస్తులు రాగా, 19,298 దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందని, అలాగే ఫారం -7 దరఖాస్తులు 43,839 స్వీకరించి, 9,605 డిస్పోజ్ చేయడం జరిగిందని, ఫారం -8 దరఖాస్తులు 38,762 దరఖాస్తులు స్వీకరించి 7,782 దరఖాస్తులు డిస్పోజ్ చేయడం జరిగిందని, మిగతా పెండింగ్ దరఖాస్తులు వివిధ దశలలో ఉన్నాయని తెలిపారు.

2,95,85,004 ఓటర్ లకు గాను 1,67,91,349 మంది 6బి ఫారం ఇచ్చి ఆధార్ లింక్ చేసుకోవడం జరిగిందని, 56.76 శాతం ఆధార్ లింక్ దరఖాస్తులలో 42.69 శాతం ఆన్లైన్ ద్వారా, 14.07 ఆఫ్ లైన్ లో దరఖాస్తు చేసుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయిలలో ఓటర్ నమోదు అవగాహన, ప్రచార కార్యక్రమాలు చేపట్టడంతో పాటు పోలింగ్ బూత్ స్థాయిలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు.

వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, నవంబర్ 9 నుండి నవంబర్ 30 వరకు ఫామ్-6 లు 4567, ఫామ్-7 లు 2073, ఫామ్-8 దరఖాస్తులు 1863 వచ్చినట్లు, వీటిని



పరిశీలించి, పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఆధార్ లింకేజ్ కొరకు 11,23,643 ఓటర్లకు గాను 8,66,401 ఫామ్ 6బి లు స్వీకరించిన ట్లు తెలిపారు. విద్యా సంస్థలకు ఏఈఆర్వో లను నియమించి, ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నట్లు అన్నారు. బూత్ స్థాయి అధికారులచే ఇంటింటి సందర్శన చేసి, యువత, మైగ్రేటెడ్ అయిన ఓటర్లు, క్రొత్తగా వివాహం అయిన యువతులు 20 నుండి 29 సంవత్సరాల వారినుండి ఫామ్ 6 దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన పూర్తి చేయనున్నట్లు ఆయన అన్నారు.

ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, ఆర్డీవో రవీంద్రనాథ్, ఎస్డిసి దశరథ్, జిల్లా ఉపాధికల్పనాధికారి శ్రీరామ్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# నాగినేని ప్రోలు మైనారిటీ గ్రామ కమిటీ ఎన్నిక

**బూర్గంపహాడ్, డిసెంబర్ 02(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బుర్గం పహాడ్ మండలం లోని నాగినేనిప్రోలు రెడ్డి పాలెం గ్రామంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రేగ కాంతా రావు ఆదేశాల మేరకు ముస్లిం మైనారిటీ గ్రామ



కమిటీ, గ్రామ యువజన విభాగం కమిటీ వేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రభుత్వ కార్య క్రమాలు ప్రజల లోకి తీసుకు వెళ్ళడం లో గ్రామ కమిటీ,గ్రామ యువజన విభాగం కీలక పాత్ర పోషించాలని మైనారిటీ మండల ఇంచార్జి జక్కం సుబ్రహ్మణ్యం అన్నారు. మైనారిటీ మండల అధ్యక్షుడు షేక్ సాధిక్ పాషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల మైనారిటీ ప్రధాన కార్యదర్శిగుల్ మొహమ్మద్ మాట్లాడుతూ భవిష్యత్ రాజకీయాల్లో యువకులు అన్నీ అంశాలపై అవగాహన కలిగి ఉండాలి అన్నారు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళి ప్రచారం చేయాలన్నారు.మన ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, భద్రాద్రి కొత్త గూడెం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు రేగ కాంతా రావు చేస్తున్న అభివృద్ధిని అందరికి తెలిసేలా గ్రామంలో ఉన్న నాయకులు మరియు యువత బాధ్యత తీసుకోవాలన్నారు,అదే విధంగా గ్రామాల్లో ఉన్న సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.ఈ నియోజక వర్గం అభివృద్ధి కేవలం రేగ కాంతా రావు తో నే సాధ్యం అన్నారు.ఈ సందర్భంగా మండల మైనారిటీ ఇంచార్జి జక్కం సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మన భవిష్యత్తు నాయకుడు రేగ కాంతా రావు అని,వచ్చే ఎన్నికల్లో మనం అత్యధిక మెజారిటీతో గెలుస్తామని మన ఎమ్మెల్యే రేగ కాంతా రావు ని గెలిపించి మంత్రి స్థానంలో నిల పెట్టాలని కోరారు.ఈ సందర్భంగా ఎన్నుకున్న నాగినేని ప్రొలు రెడ్డి పాలెం గ్రామ కమిటీ అధ్యక్షులుగా మొహమ్మద్ సత్తార్,ఉపాధ్యక్షులుగా షేక్, అబ్బాస్, ప్రధాన కార్యదర్శి గా షేక్,ఇమామ్ సాబ్, కోసాధి కారిగా, షేక్ యాకూబ్ పాష, ను,కార్య వర్గాన్ని ఏకగ్రవంగా ఎన్నుకున్నారు,అదే విధంగా యూత్ కమిటీ లో అధ్యక్షుడిగా షేక్ శారూఫ్ ఉపాధ్యక్షులుగా షేక్ అఫ్రోజ్ , ప్రధాన కార్యదర్శి గా షేక్ వాజిద్,కోశాధికారి గా షేక్ ఫాయాజ్, కార్య వర్గ సభ్యులు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా గ్రామ అధ్యక్షుడు కాటం వెంకట రామిరెడ్డి మరియు మైనారిటీ మండల ఇంచార్జి జక్కం సుబ్రహ్మణ్యం మండల మైనారిటీ అధ్యక్షుడు షేక్ సాదిక్ పాషా,మండల ప్రధాన కార్యదర్శి షేక్ గుల్ మొహమ్మద్,గ్రామ ప్రజలు గ్రామ యూత్ పాల్గొన్నారు.

# వనమా మేలు మర్చిపోలేం...

**భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 02 (విజయం న్యూస్):** లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ గ్రామపంచాయతీ డ్రైవర్స్ కాలనీలో గతంలో అకాల వర్షం వలన బేరంబాల్ రవి మేస్త్రి ఇల్లు కూలిపోవడం జరిగినది ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరావు ఆదేశానుసారం 95000 చెక్కును ఇంటి నిర్మాణం కోసం అందజేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి యమ్మార్వో నాగరాజు, మండల కో ఆప్షన్ సభ్యులు జక్కుల సుందర్ రావు, ఆర్ఐ రాంబాబు, ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, సర్పంచ్ బాదావత్ అనూష, ఉప సర్పంచ్ సరిత, లబ్ధిదారులకు చెక్కును అందజేయడం జరిగినది.

